SCR. సర్వోన్నత న్యాయస్థాన నివేదికలు 191

**వాసిమ్ ఖాన్**

**వర్సెస్**

1956
మార్చి, 12

**ది స్టేట్ ఆఫ్ ఉత్తర్ ప్రదేశ్**

**[బి.పి.సిన్హా, జాఫర్ ఇమామ్ మరియు చంద్రశేఖర అయ్యర్ న్యాయమూర్తులు]**

స్వాధీనం , వివరించలేని ఇటీవలి దొంగిలించబడిన వస్తువులు – ఖైదీకి వ్యతిరేకంగా దోపిడీ మాత్రమే కాకుండా హత్యకు సంబంధించిన ఊహాజనిత సాక్ష్యం.

'ఆర్' ను హత్య చేసినందుకు అప్పీలుదారుకు మరణ శిక్ష విధించబడింది మరియు హతుడి నుండి వస్తువులను దోచుకున్నందుకు ఏడేళ్ళ కఠిన కారాగార శిక్ష విధించబడింది. రికార్డులో నిరూపితమైన సాక్ష్యం ప్రకారం... జర్వాల్ గ్రామానికి చెందిన దుకాణదారుడైన మృతుడు తన దుకాణానికి సరుకులు కొనుగోలు చేసేందుకు లక్నో వెళ్ళాడు. తిరుగు ప్రయాణంలో రాత్రి 10 గంటల సమయంలో రైలు దిగాడు. అతనివద్ద ఒక పెట్టె , బాల్టీ (బొక్కెన), ఒక గోనె సంచీ మరియు ఒక జోలా (వదులైన చొక్కా) ఇంకా ఇతర వస్తువులు వున్నాయి. తన గ్రామానికి వెళ్ళేందుకు అతను అప్పీలుదారుని బండిని కుదుర్చుకున్నాడు. బండిలో మరో ఇద్దరు వ్యక్తులుకూడ ఎక్కారు. మృతుడుగానీ, అతనివద్దనున్న వస్తువులుగానీ , బండి గాని జర్వాల్ గ్రామానికి చేరలేదు. ఉదయం జర్వాల్ గ్రామ పరిసరాల్లోని వంతెన సమీపంలో మృతుని మృత దేహం కనిపించింది. సంఘటన జరిగిన నాలుగోరోజు విచారణ సమయంలో అప్పీలుదారు తన కొఠ్ రీ (చిన్నగది) తాళంచెవిని పోలీసులకు ఇచ్చాడు మరియు కొఠ్ రీ నుండి ఒక ధోవతి , ఒక పెట్టె, ఒక బాల్టీ (బొక్కెన), ఒక చాదర్ (దుప్పటి), ఒక గోనెసంచి మరియు ఒక జోలా (వదులైన చొక్కా) స్వాధీనం చేసుకున్నారు. అవి మృతునికి చెందినవిగా గుర్తించారు. కొఠ్ రీ నుండి ఓ పెద్ద కత్తిని కూడా స్వాధీనపరచుకున్నారు. దానిని అప్పీలుదారు తిరస్కరించాడు. అయితే అది అతని ఇంట్లో ఎలా దొరికిందో వివరించలేకపోయాడు. శిక్షాస్మృతి సెక్షన్ 342 ప్రకారం సెషన్స్ జడ్జి ముందు విచారణలో రైల్వే స్టేషనులో దిగగానే రాత్రి 10 గంటలకు తన బండిలో సామాన్లు తీసుకువెళ్ళాల్సిందిగా మృతుడు కోరాడని అప్పీలుదారు పేర్కొన్నాడు. బండిలో మరో ఇద్దరు వ్యక్తులు కూడా ఉన్నారు. వారు రైల్వే స్టేషన్ సమీపంలోని షుగర్ మిల్ గేటువద్ద దిగిపోయారు. రదుయాయన్ బ్రిడ్జి వద్ద బండిలో మృతుడు ఉన్నాడా అంటూ ముగ్గురు వ్యక్తులు విచారించారు. అందుకు మృతుడు స్పందించి బండి దిగి జర్వాల్

బ్రిడ్జి దగ్గర బండిని అపాల్సిందని అప్పీలుదారుని కోరాడు. అక్కడ మృతునికోసం అప్పీలుదారు తెల్లవారుజామున 4 గంటల వరకు వేచివున్నాడు. కానీ అతను రాలేదు. మృతుని ఇల్లు తనకు తెలియకపోవడంతో తన గేదెలు ఆకలితో ఉంటాయన్న ఉద్దేశంతో అతను మృతుని సామాన్లు తన ఇంటికి తీసుకువెళ్లాడు. అప్పీలుదారు ఇంకా వివరిస్తూ తను తాళం వేసిన కొఠ్ రీ లోని మృతునికి సంబంధించిన వస్తువులనన్నింటినీ పోలీసులకు అందజేసినట్లు తెలిపాడు.

నిర్ధారణ , దోచుకున్నాడన్న ఆరోపణపై ఖైదీకి వ్యతిరేకంగా ఊహాజనిత సాక్ష్యం ఉండగా , దోచుకోబడిన సొత్తును ఇటీవల మరియు వివరించలేని విధంగా స్వాధీనం చేసుకోవడం, అదే విధంగా హత్య ఆరోపణపై సాక్ష్యంగా పరిగణించబడుతుంది . అప్పీలుదారుకు వ్యతిరేకంగా చెప్పబడే అన్ని వాస్తవాలు ముఖ్యంగా అపరాధ భావాలను సూచించే అతని ప్రవర్తన , దోపిడీతోపాటు హత్యాభియోగానికి కూడా అతను దోషియే అని నిర్ధారించడానికి సమానమైన ఉద్దేశాన్ని కనబరుస్తున్నాయి.

**ది ఎంపరర్ వర్సెస్ షేక్ నెమతుల్లా [(1913) 17 సి.డబ్ల్యూ.ఎన్.1077] క్వీన్ – ఎంప్రెస్ వర్సెస్ సామి అండ్ అనదర్ [(1890) ఐ.ఎల్.ఆర్.13 మద్రాసు , 426] , ఎంపరర్ వర్సెస్ చింతామోని షాహు (ఎ.ఐ.ఆర్.1930 కలకత్తా 379), ఇన్ రెగులి వెంకటస్వామి (ఎ.ఐ.ఆర్.1950 మద్రాసు 309) , మరియు రాంప్రసాద్ ముకున్డ్రమ్ రాజ్ పుత్ వర్సెస్ ది క్రౌన్ (ఎ.ఐ.ఆర్. 1949 నాగ్ పూర్.277)**, సూచించబడ్డాయి.

నేర విచారణ అప్పీలు అధికార పరిధి: క్రిమినల్ అప్పీల్ నంబరు 24/1956

బహ్రైచ్ లోని సెషన్స్ జడ్జి కోర్టులో క్రిమినల్ యస్.టి.నంబరు 9/1955 లో 1955 ఏప్రిల్ 11 న వెలువరించిన తీర్పు మరియు ఉత్తరువునుండి ఉద్భవించిన అలహాబాద్ హైకోర్టు (లక్నో బెంచ్) క్రిమినల్ అప్పీలు నంబర్ 195/1955 లో 1955 సెప్టెంబరు 26 న వెలువరించిన తీర్పు మరియు ఉత్తరువు మరియు క్యాపిటల్ సెంటెన్స్ నంబరు 17/1955 నుండి ప్రత్యేక అనుమతి ద్వారా అప్పీలు.

అప్పీలుదారు తరపున , డి.ఆర్. ప్రేమ్

ప్రతివాది తరపున , కె.బి.ఆస్థానా మరియు సి.పి.లాల్. 1956 మార్చి 12 తీర్పు రాసి వెలువరించినవారు గౌరవనీయ న్యాయమూర్తి.

ఇమామ్ – రామ్ దులారే అనే వ్యక్తిని హత్య చేసినందుకు అప్పీలుదారుకు మరణ శిక్ష విధించబడింది. హతుని వస్తువులను దోచుకున్నందుకు అతనికి ఏడేళ్ళ కఠిన కారాగార శిక్ష కూడా

విధించబడింది. బహ్రైచ్ లోని సెషన్స్ జడ్జి నిర్దోషులుగా విడుదలైన మరో ఇద్దరు వ్యక్తులతోపాటు అతనిని విచారించారు. విచారణకు హాజరైన నలుగురు నిర్ధారకులు అప్పీలుదారు దోషి అని అభిప్రాయపడ్డారు. అలహాబాద్ హై కోర్టు దోష నిర్ధారణ మరియు శిక్షను ధృవీకరించింది మరియు ప్రత్యేక అనుమతి ద్వారా ఈ అప్పీలు దాఖలైంది.

కొన్ని వాస్తవాలు అన్ని సందేహాలకు అతీతంగా నిరూపించబడ్డాయి. వాస్తవానికి , సెషన్స్ కోర్టులో విచారించినప్పుడు వాటిలో ముఖ్యమైనవి అప్పీలుదారు శిక్షాస్మృతి సెక్షన్ 342 ప్రకారం తన వాంగ్మూలంలో (స్టేట్ మెంట్) అంగీకరించారు. జర్వాల్ లో దుకాణదారుడు అయిన మృతుడు రామ్ దులారే తన దుకాణానికి సంబంధించిన వస్తువులు కొనుగోలు చేసేందుకు లక్నో వెళ్ళినట్లుగా కేసు సాక్ష్యాధారాలతో రుజువైంది. తిరుగు ప్రయాణంలో అతను 1954 జులై 2 న రాత్రి 9-30 గంటలకు జర్వాల్ రోడ్డు స్టేషన్ లో రైలు దిగాడు. అతనివద్ద ఒక పెట్టె , బాల్టీ, గోనె సంచి , జోలా ఇంకా ఇతర వస్తువులు ఉన్నాయి. ఆ తర్వాత , వెంటనే తనను మరియు తన సామానును తన గ్రామానికి తీసుకువెళ్లడానికి అప్పీలుదారు బండిని కుదుర్చుకున్నాడు. మరో ఇద్దరు వ్యక్తులు కూడా బండి ఎక్కారు. అప్పీలుదారు బండి నడుపతున్నాడు. మృతుడు లేదా అతనివద్దనున్న వస్తువులు లేదా బండి ఎప్పటికీ జర్వాల్ కు చేరలేదు. ఉదయం రామ్ దులార్ మృత దేహం జర్వాల్ సమీపంలోని వంతెన దగ్గర కనుగొనబడింది. పోలీసులకు సమాచారం అందడంతో వారు దర్యాప్తు ప్రారంభించారు మరియు వాళ్ళ పరిశీలన అప్పీలుదారువైపు సాగింది. దాంతో 1954 జులై 6 న అప్పీలుదారు అరెస్టు అయ్యారు. అప్పీలుదారు తన కొతర్ తాళంచెవిని పోలీసులకు ఇచ్చాడు , దానితో అది తెరవబడింది. కొత్తర్ నుండి అనేక వస్తువులు స్వాధీనం చేసుకున్నారు. వాటిలో రక్తపు మరకలున్న ఒక పెద్ద కత్తి ఎగ్జిబిట్ 20, ఒక ధోవతి ఎగ్జిబిట్ 3, ఒక పెట్టె ఎగ్జిబిట్ 9, ఒక బాల్టీ (బొక్కెన) ఎగ్జిబిట్ 1, ఒక చాదర్ (దుప్పటి) ఎగ్జిబిట్ 2 , ఒక గోనె సంచి ఎగ్జిబిట్ 13 మరియు ఒక జోలా (వదులైన చొక్కా) ఎగ్జిబిట్ 24 ఉన్నాయి. స్వాధీనం చేసుకున్న ఇతర వస్తువుల వివరాలను ఇవ్వాల్సిన అవసరం లేదు. ధోవతితో పాటు కత్తిని కెమికల్ ఎగ్జామినర్ కు పంపించారు. కత్తిపై సూక్ష్మంగా రక్తపు మరకలు గుర్తించబడినప్పటికీ, రక్త వర్గీకరణ పరీక్షలో పోలికను నిర్ధారించడానికి అవి సరిపోవు. ధోవతిపై రక్తం కనిపించలేదు. ధోవతి ఎగ్జిబిట్ 3 , పెట్టె ఎగ్జిబిట్ 9 , బాల్టీ (బొక్కెన) ఎగ్జిబిట్ 1 , చాదర్ ఎగ్జిబిట్ 2 , గోనె సంచి ఎగ్జిబిట్ 13 మరియు జోల (వదులైన చొక్కా) ఎగ్జిబిట్ 24 మృతుడు రామ్ దులర్ కు చెందినవిగా గుర్తించారు.

సెషన్స్ జడ్జి శిక్షాస్మృతి సెక్షన్ 342 కింద ప్రశ్నించినపుడు , మృతుడు రామ్ దులారే వస్తువులను తన బండిలో తీసుకువెళ్లమని అడిగాడని అందుకు చార్జీగా రెండు రూపాయలు చెల్లించేలా అంగీకారం కుదిరిందని అప్పీలుదారు పేర్కొన్నాడు. అప్పీలుదారు తన బండిలో పెట్టె ఎగ్జిబిట్ 9 తో సహా మృతుడిని తన బండిలో తీసుకువెళ్లాడు. బండిలో మరో ఇద్దరు వ్యక్తులు ఉన్నారని వారు రైల్వే స్టేషన్ దగ్గరున్న షుగర్ మిల్లు గేటువద్ద దిగిపోయారు. రదు యయాన్ వంతెనవద్ద ముగ్గురు వ్యక్తులు రామ్ దులారే బండిలో ఉన్నారా అని అడిగారు. అందుకు రామ్ దులారే స్పందించి , జర్వాల్ బజారు బ్రిడ్జివద్ద బండిని ఆపమని అప్పీలుదారుని కోరుతూ బండి దిగాడు. అప్పీలుదారు తెల్లవారుజామున 4 గంటల వరకు మృతుని కోసం వేచివున్నాడు , కానీ మృతుడు రాలేదు. జర్వాల్ బజారులో మృతుని ఇల్లు అప్పీలుదారుకు తెలియకపోవడంతోనూ , తన ఇంటివద్ద గేదెలు బాగా ఆకలితో వున్నందున అతను తన బండిలోని మృతుని వస్తువులను తన ఇంటికి తీసుకుపోయాడు. తన ఇంటినుండి పోలీసులు ఏదైనా వస్తువును స్వాధీనం చేసుకున్నారా అన్న ప్రశ్నకు కొత్తర్ లో వున్న మృతుని వస్తువులన్నింటినీ పోలీసులకు అప్పగించినట్లుగా అప్పీలుదారు పేర్కొన్నాడు. సొత్తును తీసుకోవడానికి వాటి యజమాని వచ్చినపుడు వాటిని అతనికి అప్పగిస్తానని తన గ్రామంలోని వ్యక్తులకు ఇంకా ముఖియా (గ్రామ పెద్ద) కు చెప్పానని అతను చెప్పాడు. కత్తికి సంబంధించి అది తనకు చెందినది కాదని దానిని నిరాకరించాడు మరియు అది తన ఇంట్లో ఎలా బయటపడిందో చెప్పలేకపోయాడు. ధోవతి ఎగ్జిబిట్ 3 విషయానికి వస్తే, అప్పీలుదారు దానిని తనదిగా ఇప్పటికీ పేర్కొన్నాడు.

అప్పీలుదారుపై మోపబడిన అభియోగాలలో వేటినైనా నిర్ధారించడానికి కేసులోని సాక్ష్యాధారాలు సరిపోవని అప్పీలుదారు తరపున వాదించారు. ప్రత్యామ్నాయంగా , అప్పీలుదారు సహ-నిందితుడు నిర్దోషిగా విడుదల చేయబడినందున , రుజువులు లేనప్పుడు భారతీయ శిక్షాస్మృతి సెక్షన్ 34 నిబంధనలను వర్తింపజేయడంద్వారా అతని ఏ చర్య అయినా రామ్ దులరే మరణానికి కారణమని నిర్ధారించలేమని సూచించబడింది. శిక్షాస్మృతి సెక్షన్ 342 కింద అప్పీలుదారుని ప్రశ్నించినప్పుడు సెషన్స్ జడ్జి ఎటువంటి ప్రశ్న వేయలేదని కూడా నివేదించారు.

మేము సెషన్స్ జడ్జి ద్వారా శిక్షాస్మృతి సెక్షన్ 342 కింద నమోదు చేయబడిన అప్పీలుదారు వాంగ్మూలాన్ని (స్టేట్ మెంటు) పరిశీలించాము. ఆ వాంగ్మూలం (స్టేట్ మెంట్) నమోదుకు ప్రారంభంలోనే, సెషన్స్ జడ్జి కమిటింగ్ మేజిస్ట్రేట్ ముందు శిక్షాస్మృతి సెక్షన్ 342 కింద అప్పీలుదారు వాంగ్మూలాన్ని (స్టేట్ మెంటును) చదివి 'ఇది సరైనదేనా... ' అని విచారించినప్పుడు అప్పీలుదారు అంగీకారసూచకంగా సమాధానమిచ్చాడు. మెజిస్ట్రేట్ ముందు అప్పీలుదారుని వాంగ్మూలం

(స్టేట్ మెంటు) శిక్షాస్మృతి సెక్షన్ 287 పకారం ఆమోదయోగ్యమైనది. ఇతర నిందితులతో కలిసి రామ్ దులారే ను హత్య చేసి అతని సొత్తును తీసుకున్నారా అని అప్పీలుదారుని మేజిస్ట్రేట్ సూటిగా అడిగినప్పుడు అప్పీలుదారు ప్రతికూలంగా సమాధానం ఇచ్చాడు. కమిటింగ్ మేజిస్ట్రేట్ ముందు వాంగ్మూలం (స్టేట్ మెంట్) చదివి వినిపించినప్పుడు అది సరైనదేనని అతను అంగీకరించినప్పుడు సెషన్స్ జడ్జి ప్రత్యేకించి దానినే పునరావృతం చేయాల్సిన అవసరం లేదు. ఇదే కాకుండా , సెషన్స్ జడ్జికి అప్పీలుదారు వెల్లడించిన వాంగ్మూలన్ని (స్టేట్ మెంట్) మొత్తంగా కలిపి చదివినపుడు , తనపై వున్న ఆరోపణ ఏమిటో అప్పీలుదారుకు తెలుసునని స్పష్టీకరిస్తుంది మరియు అతను తన బండినుండి రామ్ దులారే అంతర్ధానమవడం ఇంకా మృతుని వస్తువులు అతనివద్ద వున్న కారణాన్ని వివరించాడు. శిక్షాస్మృతి సెక్షన్ 342 ప్రకారం సెషన్స్ జడ్జి తన వాంగ్మూలాన్ని (స్టేట్ మెంట్ ను) అసంబద్ధంగా లేదా పూర్తిగా నమోదు చేయనందున అప్పీలుదారుకు ఏదైనా హానికరమైన మార్పు జరిగిందని అనుకోవడానికి ఎటువంటి కారణం లేదు.

వివాదాంశానికి అతీతంగా రుజువైన వాస్తవాల ప్రకారం , జర్వాల్ కు బండి బయలుదేరేటప్పుడు మృతుడు చివరిసారి అప్పీలుదారు ఇంకా ఇద్దరు వ్యక్తులతో కలిసి సజీవంగా కనిపించడాని మరియు అతని వస్తువులు ఆ బండిలో ఉన్నాయన్న విషయం సుస్పష్టం. అయితే ఆ ప్రయాణంలో పోనుపోను ఏం జరిగిందనేదానికి ఆధారాలు లేవు. అయితే సంబంధించినంతవరకు నిందితుని వాంగ్మూలం (స్టేట్ మెంట్) మాత్రమే మావద్ద ఉంది. బండి బయలుదేరిన తర్వాత , మరుసటిరోజు జులై 3వ తేదీ ఉదయం, రామ్ దులారే మృత దేహం బయటపడిన ప్రదేశం జర్వాల్ కు పెద్ద దూరంలో లేనట్లుగా తదుపరి సాక్ష్యాధారాలు నిరూపిస్తున్నాయి. అతని వస్తువులు అదృశ్యమయ్యాయి మరియి ఏ స్థాయిలోనైనా వాటిలో కొన్ని జులై 6 వ తేదీన అప్పీలుదారు అధీనంలో కనుగొనబడ్డాయి.

అప్పీలుదారు రామ్ దులారే ని హత్య చేసి దోచుకున్నాడని ఈ కేసులోని సాక్ష్యాలు నిర్ధారిస్తాయా అన్నది అసలు సమస్య. సాక్ష్యం పరిస్థితుల దృష్ట్యా సాక్ష్యం. మేము ఆ సాక్ష్యంతో వ్యవహరించేముందు, మృతుని సొత్తును అతను హత్య చేయబడి , దోచుకోబడ్డాడని స్పష్టంగా సూచించే పరిస్థితులలో , ఇటీవల ఎంతవరకు స్వాధీనం చేసుకున్నాడో పరిశీలించాల్సిన అవసరం ఉంది, సొత్తును కలిగివున్న వ్యక్తి దొంగ లేదా దొంగిలించబడిన సొత్తును స్వీకరించేవాడు మాత్రమే కాదు, కానీ దొంగతనంతో సంబంధం ఉన్న మరింత తీవ్రమైన నేరానికి పాల్పడినట్లుగా కూడా అది సూచిస్తుంది. **ది ఎంపరర్ వర్సెస్ షేక్ నెమతుల్లా [(1913) 17 సి డబ్ల్యుఎన్ 1077] కేసులో సర్**

**లారెన్స్ జెంకిన్స్ కు** ఈ అంశాన్ని పరిశీలించాల్సిన సందర్భం వచ్చింది. సాక్ష్యాధార చట్టం, సెక్షన్ 114 ను సూచించిన తర్వాత పరిస్థితుల దృష్ట్యా సాక్ష్యంపై అతను విల్స్ ఆన్ సర్క్యుమస్టన్షియల్ ఎవిడెన్స్ నుండి కింది భాగాన్ని పేర్కొన్నాడు:

"ఇటీవల దొంగిలించబడిన వస్తువులను పోగొట్టుకున్న తర్వాత వాటిని స్వాధీనం చేసుకోవడం, కేవలం చోరీ నేరం లేదా అపరాధ జ్ఞానంతో స్వీకరించడం మాత్రమే కాదు , దొంగతనంతో ముడిపడి వున్న మరేదైనా తీవ్రమైన నేరాన్ని సూచిస్తుంది. ప్రత్యేకమైన ఈ వాస్తవం సాధారణంగా హత్య కేసులలో సాక్ష్యంయొక్క భౌతిక మూలక ధర్మాన్ని (మెటీరీయల్ ఎలిమెంట్ ) ఏర్పరుస్తుంది; దానియొక్క ప్రత్యేకమైన అమలు తరచుగా గట్టి గా గుర్తించబడుతుంది.

**క్వీన్ – ఎంప్రెస్ వర్సెస్ సామి అండ్ అనదర్ [(1890) ఐ.ఎల్.ఆర్.18 మద్రాసు 426]** కేసులోని 432 వ పేజీలో హైకోర్టులోని న్యాయమూర్తులు ఈవిధంగా పేర్కొన్నారు , "ఈ పరిస్థితులలో, మరియు ఎటువంటి వివరణ లేనప్పుడు , దోపిడీలో పాల్గొనేవారెవరైనా హత్యలోకూడా పాలుపంచుకుంటారన్న అభిప్రాయం కలుగుతుంది. హత్య మరియు దోపిడీ ఒకే లావాదేవీలో భాగాలుగా చూపబడిన సందర్భాలలో , దొంగిలించబడిన సొత్తును ఇటీవల మరియు వివరించలేనివిధంగా స్వాధీనం చేసుకోవడం అనేది ఖైదీకి దోపిడీ ఆరోపణపై ఊహాజనిత సాక్ష్యంగా పరిగణించబడినప్పుడు హత్యానేరం ఆరోపణపైన కూడా అదే విధమైన సాక్ష్యంగా అతనిపైన ఉంటుంది. అప్పీలుదారుకు వ్యతిరేకంగా చెప్పే అన్నీ వాస్తవాలు , ప్రధానంగా అతని ప్రవర్తన అపార్ధ స్పృహను సూచిస్తూ, అతను దోషి అని మరియు హత్యకు ఇంకా దోపిడీకి పాల్పడినట్లు నిర్ధారించడానికి సమానంగా సూచిస్తున్నాయి. **ఎంపరర్ వర్సెస్ చింతమోని షాహు [(ఏ.ఐ.ఆర్.1930 కలకత్తా 379]** కేసులో ఈవిధమైన అభిప్రాయం వ్యక్తపరచబడింది , "ఇటీవల దొంగిలించబడిన వస్తువులను పోగొట్టుకున్న తర్వాత వాటిని స్వాధీనం చేసుకోవడం అనేది కేవలం దోపిడీ నేరం లేదా అపరాధ జ్ఞానంతో స్వీకరించడం మాత్రమే కాదు , కానీ దొంగతనంతో సంబంధం కలిగించే ఏదైనా ఇతర తీవ్రమైన నేరాన్ని సూచిస్తుండవచ్చు ; ప్రత్యేకమైన ఈ వాస్తవం హత్య కేసులో సాక్ష్యానికి సంబంధించి భౌతిక మూలక ధర్మాన్ని (మెటీరీయల్ ఎలిమెంట్ ను) కూడా ఏర్పరుస్తుంది" గులి వెంకటస్వామి విషయంలో (ఇన్ రే) [(ఏ.ఐ.ఆర్.1950 మద్రాసు 309] ఇంకా **రామ్ ప్రసాద్ మకుంద్రమ్ రాజ్ పుత్ వర్సెస్ ది క్రౌన్ [(ఏ.ఐ.ఆర్.1949 నాగ్ పూర్ 277]** కేసులో ఇదే అభిప్రాయం తీసుకున్నటుగా తెలుస్తోంది.

ప్రస్తుత కేసులో మృతుడు అప్పీలుదారునితో అతని ఎడ్లబండిపై తన వస్తువులతో సహా ప్రయాణించాడని నిస్సందేహంగా నిర్ధారించబడింది. అతను ఆ రాత్రి తన గమ్యస్థానం జర్వాల్ కు చేరుకోవాల్సివుంది. అయితే అతను అక్కడికి చేరుకోలేదు. అతను ఇంటికి వెళుతుండగా హత్య చేయబడ్డాడన్నది సుస్పష్టం. అప్పీలుదారు స్వీయ వాంగ్మూలం (స్టేట్ మెంట్) ప్రకారం షుగర్ మిల్ గేటు వద్ద బండిలోంచి మిగిలిన ఇద్దరు వ్యక్తులు దిగిపోయిన తర్వాత బండిలో కేవలం అతను మరియు మృతుడు మాత్రమే ఒంటరిగా ఉన్నారు. ఆ తర్వాత మృతుడు జీవించి ఉండగా ఎవరూ చూడలేదు. అతను హత్య చేయబడినట్లుగా కనుగొనబడింది. మూడురోజుల తర్వాత మృతుని వస్తువులు అప్పీలుదారువద్ద ఉన్నట్లు కనుగొనబడింది. మృతుని ఆచూకీని కనుగొనడానికి లేదా ఎద్దులబండినుండి మృతుడు అదృశ్యమయిన సమాచారాన్ని ఫిర్యాదు చేయడానికి అప్పీలుదారు ఎటువంటి ప్రయత్నం చేయలేదు. బండి ప్రయాణిస్తుండగా కొందరు వ్యక్తులు మృతుడిని పిలిచినట్లుగానూ మరియు తనకోసం ఒక నిర్దిష్ట ప్రదేశంలో వేచి ఉండాల్సిందని అప్పీలుదారుని కోరినట్లుగా కోర్టుకు తెలిపాడు అప్పీలుదారు. అతను తెల్లవారుజామున 4 గంటలవరకు వేచివున్నాడు కానీ మృతుడు తిరిగిరాలేదు. ఈ ఘటన అతనిలో అనుమానాలను రేకెత్తించి ఉండాలి మరియు అతను ఈ విషయంగురించి పోలీసులకు గాని లేదా సంబంధిత అధికారులకుగాని తెలియజేసి ఉండవలసింది. తాను ముఖియా (గ్రామపెద్ద) కు మరియు ప్రజలందరికీ దానిగురించి తెలియజేసినట్లుగా అతను చెప్పాడు. ముఖియానుగాని లేదా మరెవరినైనాగాని అప్పీలుదారు తన కథనానికి మద్దతుగా విచారించలేదు. అప్పీలుదారు తన బండిపై ఒక వ్యక్తి వస్తువులను తీసుకువచ్చాడని, ఆ వ్యక్తి వెళ్లిపోయాడని గ్రామంలో ఒక పుకారు పుట్టిందని , ఆ పుకారు అప్పీలుదారు వ్యాప్తి చేశాడని ఇఫ్తికార్ అహ్మద్ , పి.డబ్ల్యూ.7 వెల్లడించిన వాంగ్మూలన్ని ఆధారంగా చేసుకున్నాడు. అయితే, సాక్షి తన వ్యక్తిగత ఎరుకతో ఈ విషయం వెల్లడించలేదని మరియు అతని వాంగ్మూలం (స్టేట్ మెంట్) చట్టపరమైన సాక్ష్యం కాదన్నది సుస్పష్టం. అదీగాక , నిజంగా అప్పీలుదారు గనక అటువంటి పుకారును వ్యాప్తిచేసి వుండినట్లయితే, సంబంధిత అధికారులకు తెలియజేయడంలో అతని వైఫల్యానికి తగిన వివరణ లేదు. తన బండిని అద్దెకు తీసుకున్న వ్యక్తికి చెందిన వస్తువులు పెద్ద సంఖ్యలో తన దగ్గర ఉన్నాయని , కానీ చాలా విచిత్రమైన పరిస్థితుల్లో ఆ వ్యక్తి అదృశ్యమయ్యాడని అతనికి తెలుసు. ఇంతే కాదు , అతను ఒక పెద్ద రక్తపు మరకలున్న కత్తిని కలిగి వున్నాడన్నదానికి అతనినుండి ఎటువంటి వివరణ లేదు , అస్త్రం గనక మృతునిపైన ఉపయోగించినట్లయితే , అతనిపై కనిపించే గాయాలకు కారణమయ్యే అస్త్రంగా ఉండేది. రక్తపు మరకలు చాలా సూక్ష్మమైనవని మరియు అవి మనిషి రక్తానికి సంబంధించినవిగా నిర్ధారించబడలేదన్నది వాస్తవం. అయితే , ఆ కత్తి తనదేనని

చెప్పడానికి అప్పీలుదారు నిరాకరించాడు మరియు అది తనవద్దకు ఎలా వచ్చిందో కూడా వివరించలేకపోయాడు. అతను ఆ తెల్లవారుజామున 4 గంటల వరకు మృతుడు తిరిగివస్తాడని వేచివున్నాడన్న అతని కథనం నమ్మదగినదిగా లేదు. జర్వాల్ రోడ్డు స్టేషన్ నుండి రాత్రి 10 గంటలకు బండి బయలుదేరింది. మృతుడు బండిని విడిచిపెట్టి కొద్ది గంటలకన్నా ఎక్కువేమీ కాలేదు. ఆ సమయంనుండి తెల్లవారుజామున 4 గంటలవరకు జర్వాల్ కు దూరంగా ఉన్న ప్రదేశంలో వేచి ఉండటం ఒక ఊహామయ కథగా అనిపిస్తుంది. మృతునిపై ఉన్న గాయాల స్వభావాన్ని పరిశీలించినట్లయితే అప్పీలుదారు హత్యలో పాల్గొన్నట్లయితే , అప్పీలుదారు బట్టలు ఏవీ రక్తపు మరకలతో ఉన్నట్లు కనుగొనబడలేదు. మూడురోజుల తర్వతగాని, జులై 6 వరకు ఈ బట్టలు స్వాధీనం చేసుకోబడలేదు మరియు అప్పీలుదారు అప్పటికే తన దుస్తులపైనున్న రక్తపు మరకల గుర్తులను తొలగించవచ్చు.

భారతీయ శిక్షాస్మృతిలోని సెక్షన్ 34 ను అన్వయిస్తూ సెషన్స్ జడ్జి హత్య మరియు దోపిడీ నేరాలకు అప్పీలుదారుని దోషిగా నిర్ధారించారు. ఏదేమైనప్పటికీ , మోపబడిన అభియోగం హత్య మరియు దోపిడీకి సంబంధించినది మరియు ఈ నేరాలు ఉమ్మడి ఉద్దేశంతో చేసిన నేరాలుగా ప్రస్తావించబడలేదు. అయితే, అప్పీలుదారు మరో ఇద్దరితో కలిసి ఈ నేరాలకు పాల్పడ్డారని మరియు వారు దోచుకున్న వస్తువులను పంచుకున్నట్లుగా హైకోర్టు గుర్తించింది. ఈ నిర్ధారణలో , అప్పీలుదారు యొక్క సహ నిందితులు నిర్దోషులుగా విడుదల చేయబడినప్పటికీ , భారతీయ శిక్షాస్మృతిలోని సెక్షన్ 34 యొక్క నిబంధనలను వర్తింపజేయడం ద్వారా అప్పీలుదారుని దోషిగా నిర్ధారించవచ్చు. అప్పీలుదారునిపై మోపబడినది హత్యా అభియోగం మరియు దోపిడీకి సంబంధించినది. అటువంటి ఆరోపణకు ఆధారభూతంగా సాక్ష్యం సరిపోతుందా లేదా అది కేవలం తక్కువ తీవ్రతగల నేరాలను నిర్ధారిస్తుందా అనేది మాత్రమే నిర్ణయించాల్సిన అంశం. ఇది అప్పీలుదారుపై హత్య మరియు దోపిడీ నేరాలను నిర్ధారిస్తుంది మరియు ఇది దోపిడీ లేదా దొంగతనంలాంటి చిన్న నేరం మాత్రమే కాదని భావిస్తూ మేము సంతృప్తి చెందాము. అప్పీలుదారు చేసిన నేరాన్ని సాక్ష్యం నిర్ధారించలేదన్న నివేదనను అంగీకరించడం అసాధ్యం. కేసులో నిర్ధారించబడిన వాటికి మరియు ఉదహరించబడిన కేసులనుండి మినహాయించదగ్గ సూత్రాలకు సంబంధించి , అప్పీలుదారు హత్య మరియు దోపిడీ నేరాలకు సరిగ్గా శిక్షించబడ్డారని మేము సంతృప్తి చెందాము.

తదనుగుణంగా అప్పీలు కొట్టివేయబడింది.